రాష్ట్ర అభివృద్ధి కూటమి లక్ష్యం

విశాలాంధ్ర - కె. కోటపాడు : రాష్ట్రంలో అభివృద్ధి , సంక్షేమం ధ్యేయంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు వాసిరెడ్డి ఏసుదాసు అన్నారు. సోమవారం మండలంలోని కె కోటపాడు గుండుపాలెం గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని పార్టీ నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసుదాసు మాట్లా డుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి చర్యలు చేపడు తున్నారని అన్నారు. సంవత్సరకాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన ఘనత కూటమి ప్రభుత్వా నికే దక్కుతుందన్నారు. అనంతరం ఇంటింటికి కర పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ రొంగలి మహేష్ , దాడి ఎరుక నాయుడు , జూ రెడ్డి రాము, వంటాకు శ్రీను , కన్నూరు సూర్యనారాయణ పాల్గొన్నారు.

శానిటేషన్ కార్మికులకు రూ.16వేల వేతనం చెల్లించాలి

- సీఐటీయూ డిమాండ్

విశాలాంధ్ర - చోడవరం : జూలై 28, ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు ప్రభు త్వం ఇచ్చినజి.ఓ.138 ప్రకా రం పి.ఎఫ్., ఈ.ఎస్.ఐ., కటింగ్‌లు పోను రూ. 16,000 జీతం ఇవ్వాలని, బకాయి వేతనాలు చెల్లిం చాలని సి.ఐ.టి.యు చోడవరం మండల కమిటీ డిమాండ్ చేస్తోంది. ఈ మేరకు సోమవారం సి.ఐ.టి.యు మహిళా నాయకురాలు గూనూరు వరలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో నిత్యం రోగాల నడుమ ఆసుపత్రిని శుభ్రం చేస్తూ, తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని, రూ 9,000 నుండి 10,000లు మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. ఇప్పటికే రెండు నెలలు జీతాలులు బకాయిలు ఉన్నాయని, కాంట్రాక్టర్ పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ సక్రమంగా చెల్లించడం లేదన్నారు. కార్మికులు పోరాట ఫలితంగా ప్రభుత్వం 138 జివో ఇచ్చిందని, ఈ జీవో. ప్రకారం రూ.16,000లు జీతం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ జీవోలు అమలు కావడం లేదని, తక్షణమే ప్రభుత్వ జి.వో. అమలు చేసి, ఆసుపత్రి శానిటేషన్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన శ్రీ ప్రకాష్ విద్యార్థులు

విశాలాంధ్ర - పాయకరావుపేట. ఈ నెల 25వ తేదీ నుండి 27 వరకు తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ వివేకానంద రెసిడెన్షియల్ స్కూల్ లో జరిగిన సి.బి.ఎస్.ఈ. క్లస్టర్ - 7 కబడ్డీ పోటీల నందు అండర్ -14, అండర్ -19 విభాగాలలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి, బంగారు పతకాలు సాధించి, ఒక్కొక్క జట్టు రూ. 10 వేలు నగదు బహుమతి సాధించారు. దీంతో సెప్టెంబర్ 13వ తేదీ నుండి 16 వరకు బీహార్ రాష్ట్రంలోని జముహర్, నారాయణ వరల్డ్ స్కూల్ నందు జరిగే జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా సి.బి.ఎస్.ఈ. క్లస్టర్ - 7 కబడ్డీ పోటీల నందు అండర్ -19 విభాగంలో శ్రీ ప్రకాష్ విద్యా ర్థులు బంగారు పతకాలు సాధించి ప్రథమ స్థానంలో నిలుస్తున్నారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యాసంస్థల అధినేత సిహెచ్.వి.కె. నరసింహారావు, ప్రిన్సిపల్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ ఎం. అపర్ణ, కోచ్ లక్ష్మణ్, చినరాజు తదితరులు అభినందించారు.

ఉచిత థైలీరియా వ్యాధి నివారణ టీకాలు

విశాలాంధ్ర- సబ్బవరం: మండల కేంద్రంలోని స్థానిక సబ్బవరం ఏరియా పశు వైద్య శాల పరిధిలోని గొల్లలపాలెం గ్రామంలో సోమవారం జరుగుతున్న ఉచిత థైలీరియా వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని విశాఖపట్నం డివిజన్ పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు డా. ఎం.చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, టీకా కార్యక్రమం జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం స్థానిక రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం సబ్బవరం పశువైద్య శాల పరిధిలోని పశు వైద్యాధికారులు మరియు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి ప్రస్తుతం అమలులో ఉన్న కార్యక్రమాలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సబ్బవరం ఏరియా పశు వైద్యశాల ఇంచార్జ్ సహాయ సంచాలకులు డా. చిట్టి నాయుడు,పశు వైద్యాధి కారులు డా. స్వర్ణ లత, డా. అరుణ, డా. సంధ్య, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పుష్కర ఎత్తిపోతల నీరు పాల్తేరుకు అందించాలి

పిఎసిఎస్ అధ్యక్షులు దేవవరపు రాజుబాబు

విశాలాంధ్ర - పాయకరావుపేట. పుష్కర ఎత్తిపోతల పథకం నీరు పాల్తేరు గ్రామానికి అందించాలని మండలంలోని పాల్తేరు గ్రామానికి చెందిన పాయకరావుపేట పిఎసిఎస్ అధ్యక్షులు దేవవరపు రాజు బాబు కోరారు. ఈ మేరకు మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు ను కలిసి వినతి పత్రం అందజేశారు. పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి నీరు పాల్తేరు సమీపంలోని ఆనూరు వద్దకు వస్తున్నాయని తెలిపారు. పాల్తేరు గ్రామంలో సుమారు 1000 ఎకరాలలో నీరు సక్రమంగా లేక పంట భూములు ఎండిపోతున్నాయని తెలిపారు. భూములు సక్రమంగా పండించుకునేందుకు పుష్కర ఎత్తిపోతల పథకం గోదావరి నీరు పాల్తేరు గ్రామంలో ఉన్న చెరువులకు అనుసంధానం చేయాలని రాజుబాబు కోరారు. పిఎసిఎస్ చైర్మన్ గా ఎన్నికైన రాజుబాబును యనమల రామకృష్ణుడు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మాకినీడి చిట్టిబాబు, ఉప సర్పంచ్ దేవవరపు శివరాజు, కొంకిపూడి రమేష్, సిద్ధా సుబ్రహ్మణ్యం, విశ్వనాధుని సూరిబాబు, అనిశెట్టి వెంకటసూరి, కడింపల్లి కన్నారావు, వినపాల దొరబాబు, కోడా గోపి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసిన ప్రగడ

విశాలాంధ్ర, యలమంచిలి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంఎస్ ఎంఈ మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్‌ని విశాఖపట్నంలో రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వర రావు మర్యాదపూర్వక కలవడం జరిగింది. ఈ సందర్భంగా అచ్చుతాపురంలో ఏపీఎస్ఈజెడ్‌లో మరిన్ని పరిశ్రమల స్థాపనకు, యువతకు ఉద్యోగ కల్పంలో చొరవ తీసుకోవాలని, స్థానికంగా నష్టపోయిన యువ పారిశ్రామికవేత్తలను ఆదుకో వాలని కోరారు.

మూలనపడ్డ దోమల నియంత్రణ యంత్రాలు

దోమలతో కంటిమీద కునుకు కరువు

విశాలాంధ్ర - నర్సీపట్నం రూరల్ :గ్రామపంచాయతీలో మూలనపడ్డ దోమల నియంత్రణ యంత్రాలు. కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న దోమల దండు.గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు విష జ్వరాలు ప్రబలే ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. ముఖ్యంగా దోమల ఉధృతి బాగా పెరగడంతో కొన్ని ప్రాంతాల్లో విషజ్వరాలు పెరుగుతున్నాయి. నీటి నిలవలు వల్ల దోమలు వృద్ధి చెంది ప్రజలపై దోమలు దండయాత్ర చేస్తున్నాయి. దీనికి తోడు వాతావరణం పరిస్థితులు మార్పులతో విష జ్వరాలు వణికిస్తున్నాయి. ప్రజలకు దోమ కాటు కారణంగా జ్వరాల రోగులతో ఆస్పత్రులు నిండిపోతున్నాయి. సాధారణ రోజుల కంటే రోగుల సంఖ్య క్రమంగా పెరుగుతున్నారు. ప్రజలకు డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్ లాంటి విష జ్వరాల భయం పట్టుకుంది. ప్రైవేట్ ఆస్పత్రులకు , ప్రైవేట్ రక్తపరీక్ష కేంద్రాలకు వేలకు వేల రూపాయలు దారపోసే పరిస్థితులు ఏర్పడ్డాయి. దోమలు వృద్ధి చెందకుండా వినియోగించాల్సిన దోమల నియంత్రణ యంత్రాలు పంచాయతీలో పర్యవేక్షణ కొరవడి మూలన పడ్డాయి. మరికొన్ని మరమ్మతులకు గురయ్యాయి. స్వచ్ఛంద కార్పొరేషన్ ద్వారా నర్సీపట్నం మండలంలోని 12 పంచాయతీలు ఉండగా అందులో 11 పంచాయతీలకు దోమల నియంత్రణ కోసం ఒక్కొక్క దోమల నియంత్రణ యంత్రం సుమారుగా 57 వేల రూపాయలు చొప్పున ఆరు లక్షల ఇరవై ఏడు వేల రూపాయలతో గతంలో స్వచ్ఛంద కార్పొరేషన్ ద్వారా పంచాయతీలకు యంత్రాలను పంపిణీ చేశారు. పంచాయతీలో దోమలు నియంత్రణ యంత్రాలలో ఫాగింగ్ చేసిన ప్రతిసారి ఖర్చు అధికం అవుతుండడంతో పంచాయతీల్లో నిధులు కొరత కారణంగా దోమలు నియంత్రణ యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురాలేదు.అప్పటి నుండి దోమల నియంత్రణ యంత్రాలను పంచాయతీ కార్యాలయాల్లో మూలన పడ్డాయి. మరి కొన్ని యంత్రాలు మరమ్మతులకు గురయ్యాయి. యంత్రాలు అందుబాటు ఉన్న పంచాయతీలకు నిధుల కొరత వెంటాడుతుంది. దీంతో దోమలు వృద్ధి చెందుతూ విష జ్వరాలకు కారణంగా మారుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పంచాయతీలకు నిధులు కేటాయించి దోమల నియంత్రణ యంత్రాలను అందుబాటులో తీసుకొచ్చి ప్రజల ప్రాణాలు కాపాడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

విశాలాంధ్ర.అనకాపల్లి: జీవో నెంబర్ 1217 రద్దు చేసి భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలనీ ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. సోమవారం సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంవద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పెండింగ్లో ఉన్న 46 వేల క్లైములను పరిష్కరించి నిధులు మంజూరు చేయాలన్నారు.గత వైసిపి ప్రభుత్వం బోర్డు నుండి వాడుకున్న బోర్డు నిధులను తిరిగి బోర్డుకు జమ చేసే చర్యలు చేపట్టాలని అన్నారు ప్రభుత్వ పథకాలతో సంబంధం లేకుండా 1996 చట్టం అమలు చేసి 12 రకాల సౌకర్యాలు అందించా లి.సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిత్యం కల్పించాలి. లేబర్ కార్యాలయాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేసి సిబ్బంది కొరత లేకుండా చూడాలని కొత్త గుర్తింపు కార్డులు ఇచ్చి పాత కార్డులను రెన్యువల్ చేయాలని. భవన నిర్మాణ కార్మిక సంఘాలతో వెంటనే మీటింగ్ ఏర్పాటు చేసి కార్మికుల సమస్యలు తెలుసుకోవాలని 1996 చట్ట ప్రకారం 50 సంవత్సరములు నిండిన భవన నిర్మాణ కార్మికులకు 6 వేల రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలి డిమాండ్ చేశారు కార్యక్రమం లోఎన్. రామారావు, బండారు వెంకటేష్, గంగిరెడ్ల సూరి అప్పారావు, కరణం భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కృష్ణదేవిపేట ఎస్సై తారకేశ్వరరావు

విశాలాంధ్ర , గొలుగొండ : సైబర్ నేరాలపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని కృష్ణదేవిపేట ఎస్సై వై.తారకేశ్వరరావు అన్నారు. ఆదివారం రాత్రి గొలుగొండ మండలం లింగంపేట గ్రామంలో గ్రామస్తులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై తారకేశ్వరరావు మాట్లాడుతూ మోసపూరిత కాల్స్, మెసేజ్‌లతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలు, ఫోన్లు, వాట్సాప్‌లో ప్రభుత్వ అధికారులు, పోలీసులు, సీబీఐ, కస్టమ్స్, బ్యాంకులు, విద్యుత్ శాఖ, భీమా సంస్థలు, కేవైసీ పేరుతో వస్తున్న కాల్స్, మెసేజ్‌లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఇటువంటి కాల్స్ లిఫ్ట్ చేయవద్దని, వాట్సాప్‌లో వచ్చిన లింకులను క్లిక్ చేయవద్దని ఎస్ఐ సూచించారు.గ్రామాల్లో దొంగతనాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. కొత్త వ్యక్తులు సంచరిస్తే తమకు వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా ఖాళీ సమయంలో ఆటలు, పోటీ పరీక్షలపై దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లో చిన్న చిన్న తగాదాలు సంభవిస్తే పెద్దల సమక్షంలో మాట్లాడుకుని సరిదిద్దుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంతోష్ కుమార్, మాజీ సర్పంచ్ పరవాడ అప్పలనాయుడు, జనసేన మండల ప్రధాన కార్యదర్శి సాలాదులు ప్రసాద్ బాబు, డీలర్ స్వామి నాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాదుల దేవి, మరిసా దేవుడు, మద్దపు కాము నాయుడుగ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఖరీఫ్‌కు రైవాడ నీరు విడుదల

విశాలాంధ్ర -దేవరాపల్లి : 28.07.2025 ఖరీఫ్ సీజన్ దృష్టిలో ఉంచుకొని ఆయకట్టు భూములకు రైవాడ జలాశయం నుంచి మంగళవారం సాగునీరు విడుదల చేస్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ తెలిపారు. రైవాడ ప్రాజెక్ట్ చైర్మన్ పోతల పాత్రు నాయుడు అధ్యక్షతన రైతులకు సాగునీరు విడుదల కార్యక్రమం (జలహారతి) చేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, చోడవరం నియోజవర్గ శాసనసభ్యులు కె.ఎస్.ఎస్.ఎన్ రాజు , అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు , మాడు గుల నియోజవర్గ అబ్జర్వర్ ఏసుదాస్ హాజరవుతారన్నారు. ఈకార్యక్రమంలో రైవాడ ప్రాజెక్ట్ పరిధిలోని చోడవరం, దేవరాపల్లి, కె.కోటపాడు మండల చైర్మన్ , వైస్ చైర్మన్ ,డైరెక్టర్స్, దేవరాపల్లి మండల, టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు నాయకులు, మండల కమిటీ సభ్యులు హాజరుకావాలని పెద్దాడ వెంకటరమణ కోరారు.

సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేయాలి:ఏఐటియుసీ

విశాలాంధ్ర - చోడవరం : జీవో నెంబర్ 1217 రద్దు చేసి, భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరిం చాలని శ్రీసిద్ధి వినాయక ఎలక్ట్రికల్ ప్లంబింగ్ యూనియన్ అధ్యక్షులు జి. కళ్యాణ గంగాధర్ రావు, కార్యదర్శి దాడి శివకుమార్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ పిలుపు మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించి, వినతి పత్రం తహసిల్దార్ రామారావుకు అందజేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న 46 వేల క్లైములను పరిష్కరించి నిధులు మంజూరు చేయాల న్నారు. గత వైసిపి ప్రభుత్వం బోర్డు నుండి వాడుకున్న బోర్డు నిధు లను తిరిగి బోర్డుకు జమ చేసే చర్యలు చేపట్టాలని అన్నారు. 1996 చట్ట ప్రకారం 50 సంవత్సరములు నిండిన భవన నిర్మాణ కార్మికులకు 6వేల రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలి డి మాండ్ చేశారు.

కోడిపందాలు ఆడుతున్న ఐదుగురి వ్యక్తులు అరెస్టు

విశాలాంధ్ర నాతవరం. నాతవరం మండలం ఎంపీ పట్నం గ్రామ శివారులో కోడి పందాలు నిర్వహి స్తున్నట్టు సమాచారంపై నాతవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ సిహెచ్ భీమరాజు తన సిబ్బందితో దాడి చేసి ఐదుగురు వ్యక్తులు రెండు కోడిపుంజులను స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. మండలంలో కోడి పందాలు ,పేకాట, బెల్ట్ షాపులు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకుంటానని అన్నారు.

శివాలయానికి నాగాభరణం వితరణ

విశాలాంధ్ర- సబ్బవరం: మండలంలోని స్థానిక నూతనంగా నిర్మించిన శివాలయంకు సబ్బవరం గ్రామానికి చెందిన నడిపల్లి రామరాజు దంపతులు నాగాభరణం వితరణ గా అందజేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా శివాలయం కమిటీ సభ్యులు రామరాజు దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బర్ల రమణ, కోరాడ శ్రీనివాసరావు, దంగేటి నాని, గొర్లి సత్య నారాయణ, ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సీతయ్యపేటలో టీడీపీ తొలి అడుగు

విశాలాంధ్ర,బుచ్చయ్యపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబా బునా యుడు మరియు స్థానిక శాసనసభ్యులు కే ఎస్ ఎన్ ఎస్ రాజు ఆదేశాలతో సీతయ్యపేట గ్రామ తెలు గు దేశం పార్టీ అధ్యక్షులు కరణం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చే సిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం.వి.వి సత్యనారా యణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు గడపగడపకు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ దాకవరపు నాగేశ్వరి దేవి గ్రామ సర్పంచ్ వజ్రపు ఇందిరా శ్రీనివాస్‌తో పాటు ఐటీడీపీ శ్రీనివాసరావు మరియు టిడిపి కార్య కర్తలు ప్రజలు పాల్గొన్నారు

సంక్షేమ బోర్డు పునరుద్దరణ చేయాలనీ తహసీల్దార్ కు వినతి

విశాలాంధ్ర-మునగపాక:జీవో నెంబర్ 1217 రద్దు చేసి భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలనీ ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీ యూనీ మునగపాక అధ్యక్షులు బలిరెడ్డి సూరి అప్పారావు డిమాండ్ చేశారు.సోమవారం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ పిలుపు మేరుకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంవద్ద ధర్నా నిర్వహించి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పెండింగ్లో ఉన్న 46 వేల క్లైమూ లను పరిష్కరిం చి నిధులు మంజూరు చేయాలన్నారు. గత వైసిపి ప్రభుత్వం బోర్డు నుండి వాడుకున్న బోర్డు నిధులను తిరిగి బోర్డుకు జమ చేసే చర్యలు చేపట్టాలని అన్నారు ప్రభుత్వ పథకాలతో సంబంధం లేకుండా 1996 చట్టం అమలు చేసి 12 రకాల సౌకర్యా లు అందించాలి. సంక్షేమ బోర్డులో కార్మిక సం ఘాలకు ప్రాతినిత్యం కల్పించాలి.లేబర్ కార్యాల యాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేసి సిబ్బంది కొరత లేకుండా చూడాలని కొత్త గుర్తింపు కా ర్డులు ఇచ్చి పాత కార్డులను రెన్యువల్ చేయాలని, భవన నిర్మాణ కార్మిక సంఘాలతో వెంటనే మీటింగ్ ఏర్పాటు చేసి కార్మికుల సమస్యలు తెలుసు కోవాలని 1996 చట్ట ప్రకారం 50 సంవత్సరములు నిండిన భవన నిర్మాణ కార్మికులకు 6 వేల రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాగేష్,సీతారాం, గణేష్,ఈశ్వర రావు,నాయుడు, రమణమ్మ,లక్ష్మి, చిన్నమ్మలు పాల్గొన్నారు.

దుకాణాల మరమ్మత్తులు నిధులు మంజూరు

విశాలాంధ్ర - వి. మాడుగుల మాడుగుల శ్రీదేవీ ఆలయం పక్కనే ఉన్న దుకాణాల మరమ్మత్తులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ.5 లక్షల నిధులు మంజూరయ్యా యని ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేష్ తెలిపారు. సోమవారం ఈ దుకాణాలను పరిశీలించారు. అనకాపల్లి, నర్సీపట్నం ప్రాంతాలలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసిన షాపుల మరమ్మత్తులు గురికావడంతో వాటికి కూడా నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్సీ సెల్ కార్య దర్శి మరువాడ ఈశ్వరరావు, ఎమ్మార్పీ ఎస్ మహిళా విభాగం అధ్యక్షు రాలు టి.లక్ష్మీ పాల్గొన్నారు.

ప్యాకేజీ పెంచే వరకు పోరాడుతాం

విశాలాంధ్ర నక్కపల్లి మండలం లో వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ నిర్వాసితులు ఇల్లులు కోల్పోతున్న కుటుంబాలలో పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికీ ఇరవై ఐదు లక్షలు ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వాసితులు వంటావార్పు చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఎనిమిది లక్షల తొంబై ఎనిమిది వేలు రూపాయలు నిర్మాణ సామాగ్రి ధరలు పెరిగిన నేపథ్యంలో కనీసం పునాది కట్టడానికి కూడా సరిపోదని తెలిపారు, ఇటువంటి నేపథ్యంలో ప్రభుత్వం ఇస్తామన్న ప్యాకేజీ నిర్వాసితుల అంగీకరించే ప్రసక్తే లేదని తెలిపారు, ఇరవై ఐదు లక్షలు ప్యాకేజీ ఇవ్వవలసిందేనని డిమాండ్ చేశారు.గతంలో అధికారులు ఇచ్చిన హామీ మేరకు వివాహం అయిన ఆడ పిల్లలకు ప్యాకేజీ ఇవ్వాలి,2013 భూ సేకరణ చట్టం ప్రకారం నివాసాలు కోల్పోతున్న కుటుంబాలలో పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరి కి ఇరవై ఐదు లక్షలు ప్యాకేజీ ఇవ్వాలని చట్టం తెలియజేస్తున్న ఇక్కడ అధికారులు చట్టాలను, కోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకోకుండా నిర్వాసితులకు తీవ్రంగా అన్యాయం చేస్తున్నారని తెలిపారు,ప్రతీ నిర్వాసిత కుటుంబానికి ఆర్ కార్డు ఇవ్వాలని, ఏర్పాటు చేసే పరిశ్రమలలో శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలు, అభివృద్ధికి భూములు, ఇల్లులు త్యాగం చేస్తున్న నిర్వాసితులను ఆదు కోవడంలో ప్రభుత్వం మొండిగా ఉండి సంవత్సరాల తరబడి కార్యాలయాలు చుట్టూ తిప్పడం, ఆందోళన చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత దుర్మార్గమని తెలిపారు, భూములు, ఇల్లు లు ను తొందరగా ఖాళీ చేయించి పరిశ్రమలకు అప్పగించాలనే ఆత్రుత తప్ప నిర్వాసితులను ఆదుకోవాలనే ధ్యాస లేదని తెలిపారు.అభివృద్ధి అంటే రైతుల దగ్గర భూములను తీసుకుని రైతులను రోడ్డు పాలు చేయడమా అని ప్రశ్నించారు.చట్ట ప్రకారం జిల్లా సంప్రదింపుల కమిటీ వేసి అధికారులు నిర్వాసితులతో చర్చలు జరిపి ప్యాకేజీ నిర్ణయించాలని డిమాండ్ చేశారు, కానీ జిల్లా అధికారులు నిర్వాసితులతో ఏమాత్రం చర్చలు జరపకుండా ఏక పక్షంగా నిర్ణయాలు తీసుకుని కాలయాపన చేస్తున్నారని తెలిపారు.సర్వం కోల్పోయిన నిర్వాసితులను విధంగా ప్రభుత్వం మోసగించడం భావ్యం కాదని తెలిపారు. నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు వీసం రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, నాయకులు సూరకాసుల గోవింద్,తళ్ళ భార్గవ్,గంటా తిరుపతి రావు,మణిరాజు, ఈశ్వరరావు, ఎం.రాజేష్,జీ.గోవిందరావు, వై.అప్పారావు,చిన్నమ్మ లు, రోహిణి రాణి, చరణ్,

రోడ్లు సౌకర్యం కల్పించాలని గిరిజన సంఘం డిమాండ్

విశాలాంధ్ర - వి.మాడుగుల మాడు గుల మండలం శంక రం పంచాయతీలోని అనంపూర్తిగా నిలిచిపోయిన గ్రామాలైన తాడివలస, గోప్పూ రు, రాయిపాలెం, రాజంపేట, వెలగలపాడు, కొత్తవలస, మామిడిపాలెం గిరిజన గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించి కొత్తవలస బ్రిడ్జి, తాడివలస బ్రిడ్జి, మామిడిపాలెం బ్రిడ్జి గెడ్డలపై మూడు బ్రిడ్జిలు నిర్మించాలని ఏడు గ్రామాలకు చెందిన వందలాది మంది ఆదివాసీ గిరిజనులు మహిళలు గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం ఐదోవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా కార్యదర్శి ఇరట నరసింహమూర్తి, కే.భవాని, పల్గొని మాట్లాడుతూ ఎన్నికల ముందు ఈగ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించాలని 9.30 కోట్ల 30 లక్షల రూపాయలుతో రోడ్లు బ్రిడ్జిలు నిర్మిస్తున్నట్లు నమ్మబలికి ఎన్నికల అయ్యి సంవత్సరం అవుతున్న కనీసం పట్టించుకోలేదన్నారు, వర్షం వస్తే గెడ్డలు దాట లేక గర్భినీలును, బాలింతలను డోలిలు కట్టి మోసుకు వస్తున్నారని తెలిపారు. పిల్లలు స్కూలుకు వెళ్ళలాన్న ముసలి వారు ఆసుపత్రికి వెళ్లాలన్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తక్షణహే రోడ్లు, బ్రిడ్జిలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొట్టూరి అప్పారావు, గిన్నెపల్లి సన్యాసమ్మ, సోమల నరసింహ మూర్తి, చిన్నా రావు, సన్యాసమ్మ, సాగరి ఈశ్వర రావు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో ప్రవేశాలకు గడువు 31 వరకు పొడిగింపు.

విశాలాంధ్ర- సబ్బవరం: మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ఈనెల 31వ తేదీ వరకు పొడిగిం చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి.శిరీష రాణి ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. ప్రభుత్వం ఇటీవల చెపట్టిన విద్య అభివృద్ధి కొరకు చేపట్టిన సంస్క రణలో భాగంగా ఇంటర్మీడియంట్ విద్యావ్యవస్థలో తీ సుకున్న పథకాలు తల్లికి వందనం, విద్యార్థాలకు పాఠ్య పుస్తకాలు, నోట్బుక్స్,స్టడీ మెటీరియల్, బ్యాగ్స్ అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం వలన ప్రభత్వ కళాశాలలో గత ఏడాది కంటే ఈ సంవత్సర ఇంటర్మీడి యట్‌లో ప్రవేశాలు గణనీయంగా పెరిగాయ ని తెలిపారు. గత ఏడాది ప్రవేశాలు 278 కాగా ఈ విద్యా సంవత్సరంలో 2025-2026 ప్రవేశాలు 370 విద్యార్థుల జరిగాయి. ఈ నెల 31వ తేదీ వరకు కళాశాలలో ప్రవేశానికి అవకాశం ఉంది

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల తగాదాల పరిష్కార కమీషన్

ఫే ఆ నో. 433 ఆఫ్ 2024

కెనరా హౌస్ బి.సి.ఓ.బి.సి. లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ & అనెథర్ ...అప్పీలెంట్/ప్రతివాదులు

అండ్

శ్రీమతి పరవాడ రమణమ్మ ...రెస్పాండెంట్/వాది

శ్రీమతి పరవాడ రమణమ్మ, భర్త: లోపరాజు, 7/69 మత్త కాలనీ, నర్సీపట్నం, అనకాపల్లి, విశాఖపట్నం-531001.

గౌరవ కమీషన్ వారి అనుమతితో తెలియజేయునది ఏమనగా పైన ఉదహరించిన అప్పీల్‌లో అప్పీలెనట్లు సి.సి.నో.03 ఆఫ్ 2023 అప్పీల్ దాఖలా చేసి వున్నారు. మీకు పలుమార్లు నోటీసు పంపినప్పటికీ మీరు హాజరు కావడం లేదు. సదరు కమీషన్ వారి ఉత్తర్వుల మేరకు, మీకు నోటీసును పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయుచున్నాము.

అప్పీల్ వాయిదా: 11-08-2025

మీరు గానీ మీ తరపున ప్లీడర్ గారు కానీ పైన చూపిన వాయిదా నాడు గౌరవ కమీషన్ ముందు హాజరు కావలెను.

ఇట్లు

జాగర్లపూడి వెంకటేశ్వరప్రసాద్

జాగర్లపూడి లక్ష్మీ శివనారాయణ

అడ్వకేట్స్

41-5-16 ఓల్డ్ పోలీస్ స్టేషన్ రోడ్

కృష్ణలంక, విజయవాడ-520013

సెల్: 9440696216

విశాలాంధ్ర
పేజీ : 2
అనకాపల్లి
మంగళవారం 29, జూలై 2025

పాటి కాలువ పూడికతీత పనులను అడ్డుకుంటున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట .మండలంలోని గోపాలపట్నం సమీపంలో పాటి కాలువ పూడికతీత పనులను అడ్డుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్, ఇరిగేషన్, పోలీస్ అధికారులకు రైతులు ఫిర్యాదు చేశా రు. సుమారు 240 ఎకరాలకు సాగు నీరు అందించే పాటి కాలవ పూడికలు తీసేందుకు ప్రయత్నించగా, కాలువ ఆక్రమించుకున్న వ్యక్తి అడ్డు తగులుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అడ్డు తగులుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకుని కాలువలో పూడికలు తీసేందుకు సహకరిం చా లని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ టీసీ కలిదిండి సతీష్ రాజు, గణపర్తి చంద్ర నరసిం హారావు, దంతులూరి గోపీనాథ్, చంటి రాజు, శివాజీ రాజు, పెంకి గోవింద్, కోనేటి నాగ సత్యనారాయణ, బాబి, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పర్యటించి సత్వరమే అర్జీలను పరిష్కరించాలి

- అర్జీల సమాచారం కోసం అర్జీదారులు
- 1 1 0 0 కాల్ చేసి తెలుసుకోవాలి ఏపీ జిఆర్.ఎస్.కు 297 అర్జీలు
- కలెక్టర్ విజయ క్రిష్ణన్

విశాలాంధ్ర అనకాపల్లి కలెక్టరేట్ : ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.అర్.ఎస్.)లో వచ్చిన అర్జీలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్రస్థాయిలో పర్యటించి అర్జీలను పరిష్కరించాల జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యన్నారాయణ రావులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పరిస్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహి స్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్ణిత సమయంలో పరిష్కరిం చాలని ఆమె తెలిపారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారా నికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. పి జి ఆర్ ఎస్ అర్జీలు జిల్లా అధికారి లాగిన్ లో ఉంటే జిల్లా అధికారి మండల అధికారి లాగిన్ లో ఉంటే మండల అధికారి నేరుగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లి, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్ణిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, అర్జీదారులు తమ

అర్జీల సమాచారం కోసం 1100 కాల్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ అర్జీదారులకు సూచించారు. ఈరోజు పి.జి.అర్.ఎస్.లో 297 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి.రామారావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి, డ్వామా పథక సంచాలకులు శచిదేవి, పూర్ణిమ దేవి, జిల్లా పంచాయతీ అది, కారి ఈ.సందీప్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. హైమావతి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుదీర, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

రాంకీ సంస్థను ఫార్మాసిటీ డెవలపర్‌గా తొలగించాలి

కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన సీపీఎం నేతలు

విశాలాంధ్ర - పరవాడ ఫార్మాసిటీ డెవలపర్‌గా ఉన్న రాంకీ యాజమాన్యం కోస్టల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రోజెక్టు (సిడబ్ల్యుఎంపీ)లో ఫార్మా ఘన వ్యర్థపదార్థాలను నిల్వ చేయడం నిబంధనలకు విరుద్ధమని దీనిని వెంటనే ఫార్మాసిటీ డెవలపర్ తొలగించాలని సిపిఎం నేతలు జిల్లా కలెక్టరును కోరారు. సోమవారం కలెక్టరేట్ లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సీపీఎం నేతలు జి. కోటేశ్వరరావు, గనిశెట్టి సత్యనారాయణ ఫిర్యాదు చేశారు. రాంకీకి ఉన్న ల్యాండ్ ఫిల్ నిండిపోతే సిడబ్ల్యుఎంపీ లోనే అక్రమంగా వేలాది టన్నులు వ్యర్థ పదార్థాలను నిల్వ చేస్తున్నారని, దీని వలన సమీపంలోని పరవాడ, తానాం గ్రామాలు మరింత కాలుష్యాన్ని గురవుతున్నాయని పేర్కొన్నారు. దీనికి తోడు రాంకీ యాజమాన్యం ఇప్పటికే సమీపంలో ఉన్న ఊర చెరువు, పెద్ద చెరువు, సన్యాసి చెరువు, మొల్లోడుగెడ్డల్లోకి వ్యర్థ జలాలను విడుదల చేస్తుందని కలెక్టరుకు తెలిపారు.

భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-దేవరా పల్లి: 28.07.2 025 జీవో నెం 12 17 ర ద్దు చేసి భవన నిర్మా ణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించా లని ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సం ఘం ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర రావు డిమాండ్ చేశారు.సోమవారం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ పిలుపు మేరుకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి స్థానిక తహశీల్దార్ లక్ష్మి కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 46 వేల క్లైమూలను పరిష్కరించి నిధులు మంజూరు చేయాల న్నారు.గత వైసిపి ప్రభుత్వం బోర్డు నుండి వాడుకున్న బోర్డు నిధులను తిరిగి బోర్డుకు జమ చేసే చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ వం:కాలతో సంబంధం లేకుండా 1996 చట్టం అమలు చేసి 12 రకాల సౌకర్యాలు అందించాలి.సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతి నిత్యం కల్పించాలి. లేబర్ కార్యాలయాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేసి సిబ్బంది కొరత లేకుండా చూడాలని కొత్త గుర్తింపు కార్డులు ఇచ్చి పాత కార్డులను రెన్యువల్ చేయాలి, భవన నిర్మాణ కార్మిక సంఘా లతో వెంటనే సమావేశం ఏర్పాటు చేసి కార్మికుల సమస్యలు తెలుసు కోను 1996 చట్ట ప్రకారం 50 సంవత్సరములు నిండిన భవన ని ర్మాణ కార్మికులకు 6 వేల రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సమితి స భ్యులు లెక్కల లక్ష్మి, తాపీ మేస్త్రి సంఘం నాయకులు కె.శ్రీనివా సరా వు, సుందర్ రావు, పి.చిన్నప్పరావు, జి.శ్రీను పాల్గొన్నారు.

ఇళ్లకు బిగిస్తున్న ఆదాని విద్యుత్ మీటర్లను అడ్డుకోవాలి

విశాలాంధ్ర - కే కోటపాడు : గ్రామాల్లో ఇళ్లకు ఆదాని స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయడాన్ని ప్రతి ఒక్కరూ అడ్డుకోవాలని సిపిఎం పార్టీ నాయకులు ఎర్రదేముడు, ఈర్లే నాయుడు బాబులు కరపత్రాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆదాని స్మార్ట్ మీటర్ వలన ప్రీపెయిడ్ అదనపు భారం ఉంటుందని , స్మార్టమీటరుకు సెల్ ఫోన్ పద్ధతి లో ముందుగానే డబ్బు చెల్లించి రీఛార్జ్ చేయించుకోవాలని అన్నారు. ఇంటికి వచ్చి బిల్లులు తీసే పద్ధతి ఉండదని , ఆన్లైన్లోనే రీడింగ్ చూపెడుతూ , ఆన్లైన్లోనే బిల్లు పంపుతుందని అన్నారు. ముందుగా రీఛార్జ్ చేయిం చుకోవాలని , మెసేజ్ చూడకపోయినా డబ్బులు లేకపోయినా కరెంటు దానంతట అదే ఆగిపోతుందని అన్నారు. ఇప్పటిలాగ 15 రోజులు ఆగి కట్టే అవకాశం ఉండదన్నారు . మీటర్ కయ్యే ఖర్చు సింగిల్ ఫేజ్ కు 8,927 రూపాయలు, త్రీ పేజ్ కు 17,286 రూపాయలు చొప్పున 93 నెలల్లో ప్రజల వద్దే వసూలు చేస్తారని అన్నారు . రాష్ట్రంలో రెండు కోట్ల మీటర్లు ఆదాని కంపెనీకికాంట్రాక్ట్ ఇచ్చారని దీనివల్ల సుమారు 25 వేల కోట్ల రూపాయలు ప్రజల పై భారం పడుతుందని అన్నారు. దీన్ని వెంటనే అడ్డుకోవాలని ప్రతిఒక్కరికి విజ్ఞప్తిచేశారు. ఈకార్యక్రమంలో పొడుగుపాలెం, గొండుపాలెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

టైక్వాండోలో హిమబిందు ప్రతిభ

విశాలాంధ్ర -యస్ .రాయవరం :ఇటీవల ఎలమంచిలి లో నిర్వహించిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ టైక్వాండో పోటీల్లో పెదగుమ్ములూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 6వ తరగతి విద్యార్థిని కిల్లాడ హిమ బిందు ప్రతిభ కనపరచిన గోల్డ్ మెడల్ సాధించారు .స్థానిక ప్రధానోపాధ్యాయురాలు సుధా మాధురి మాట్లాడుతూ.... టైక్వాండో కేవలం యుద్ధకళ మాత్రమే కాదు బాలికలు చిన్న వయసులో నుండి టైక్వాండో నేర్చుకోవడం ద్వారా విద్యార్థులలో స్వీయ క్రమశిక్షణ, సమాయస్ఫూర్తి , స్వీయ రక్షణ, శరీరం మరియు మనసు మధ్య సమతుల్యతను సాధించగలమని తైక్వాండో ఒక స్వీయ రక్షణ సాధనంగా ఉపయోగపడుతుందని తెలియజేశారు. 2000 సంవత్సరం నుండి టైక్వాండో అధికారికంగా ఒలింపిక్ క్రీడగా మారిందని విద్యార్థులకు తెలియజేశారు. హిమ బిందును ప్రోత్సహించి విజయం సాధించేలా సహకరించిన హిమబిందు తండ్రి సతీష్ ను పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

సుపరిపాలనలో తొలి అడుగును వేగవంతం చేయండి

బుచ్చియ్యపేట విశాలాంధ్ర : మండలం లో సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమం 100 శాతం 15 పంచాయతీలు పూర్తి చేశాయని అదేవిధంగా మండలంలో ఇంకా 100 శాతం పూర్తి చేయని మిగతా పంచాయితీలు కూడా ఈ కార్యక్రమాన్ని వేగంగా పూర్తి చేసి స్థానిక శాసన సభ్యులు కె ఎస్. ఎన్ ఎస్ రాజు కు మరింత తోడ్పాటునివ్వాలని శత శాతం పూర్తి చేసిన పంచాయతీలను తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఎం. వి. వి సత్యనారాయణ అభినందనలు తెలిపారు.

రాష్ట్రస్థాయి యోగ పోటీలకు చోడవరం విద్యార్థులు

విశాలాంధ్ర - చోడవరం : ఈ నెల 27 న పరవాడ మండలం వెన్నెలపాలెం లో జరిగిన అనకాపల్లి జిల్లా స్థాయి యోగాసన పోటీల్లో చోడవరం పతంజలి యోగ శిక్షణ కేంద్రం విద్యార్థులు ఎంపిక ఆయినట్లు యోగ గురువు పుల్లేటి సతీష్ తెలిపారు. పతంజలి కేంద్రం లో యోగ అభ్యసిస్తున్న 10 నుండి 14 సంవత్సరాలు బాలురు విభాగంలో ఒమ్మి శ్యాంప్రసాద్ యాదవ్ గోల్డ్ మేడల్, 14 నుంచి 18 సంవత్సరాల బాలురు విభాగంలో పొట్నూరు పవన్ కుమార్, గోల్డ్ మెడల్ బ్యాక్ బెండింగ్ విభాగంలో గొంతిన లయ వర్ధన్ గోల్డ్ మెడల్, 14 నుండి 18 సంవత్సరాల బాలికల విభాగంలో పందిరి వెన్నెల శ్రీ గోల్డ్ మెడల్, 18 నుండి 28 సంవత్సరాల బాలికల విభాగంలో మళ్లా శ్రీహిత గోల్డ్ మెడల్, 35 నుండి 45 సంవత్సరాల విభాగంలో యోగ గురువు పుల్లేటి సతీష్ గోల్డ్ మెడల్ సాధించి కాకినాడలో ఆగస్టున జరగబోయే రాష్ట్ర స్థాయి యోగ పోటీలకు ఎంపికైనట్లు యోగ కేంద్రం చైర్మన్ పసుమర్తి అశోక్ తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులను ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ జె. రమణాజీ, అడ్వకేట్ హెచ్.జి. శ్రీనివాసరావు, రెడ్డి అప్పారావు, బోగవిల్లి రవితేజ, యోగ టీచర్స్ బోగవిల్లి గణేష్, కొట్టాపు హరి కిరణ్, భరిణకాల మోహన్ కుమార్, విద్యార్థి తల్లిదండ్రులు మళ్లా కళ్యాణ కుమార్, ఒమ్మి కుమారి, యోగ కేంద్రం సభ్యులు, ప్రముఖులు ప్రజలు అభినందించారు.

చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్‌ను తనిఖీ చేసిన అధికారులు

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర
ఇది చోడవరం ఆర్టీసీ కాంప్లెక్సా....?
- గుర్తుపట్టలేని నేమ్ బోర్డు
- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ లో కనీస వసతులు కరువు, కనపడని నేమ్ బోర్డు పై "ఇది చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్" అం టూ ఈనెల 26న విశాలాంధ్రలో వచ్చిన వార్తకు స్పందనగా సోమవారంఅనకాపల్లి జిల్లా ప్రజా రవాణా అది, కారి వి. ప్రవీణ అనకాపల్లి డిపో పరిధిలో కలి గిన చోడవ రం బస్ స్టేషన్ ను పరిశీలించారు. కార్గో లాజిస్టిక్స్ కౌంటర్ ని తనిఖీలు జరిపారు. ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ప్రయాణికులకు అందుతున్న సేవలు కనీస వసతులపై ఆరా తీశారు. బస్ స్టేషన్ పరిసరా లను పరిశీలించి, ప్రయాణికులకు అందించే సేవలు పై డ్రైవర్, కండక్టర్ లతో మాట్లాడారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నేమ్ బోర్డు ఏర్పాటు, తాగునీరు, తదితర సమ స్యలపై ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. పార్సిల్ కౌంటర్ నందు గల డెలివరీ అవ్వని పార్సిల్ అన్నిటిని కూడా పరిశీలించి కస్టమర్లు కాల్ చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి డిపో అసిస్టెంట్ మేనేజర్ గౌరీ తదితరులు పాల్గొన్నారు.

స్వయం భూ కార్యసిద్ధి గణపతి ఆలయంలో సామూహిక లక్ష్మి గణపతి హెూమం

విశాలాంధ్ర - చోడవరం రూరల్ : జూలై 28, రాష్ట్రంలోని స్వయం భూ దేవాలయాలు అన్నింటిలో అత్యంత మహిమాన్వితమైన, చరిత్ర ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా చోడవరం స్వయం భూ కార్యసిద్ధి గణపతి దేవస్థానంలో శ్రావణ శుద్ధ చవితి, దూర్వా గణపతి వ్రతం పర్వదినం పురస్కరించుకుని సోమవారం భక్తులు, మహిళలు, పుర ప్రముఖుల చే సామూహికంగా లక్ష్మి గణపతి హెూమం నిర్వహించారు. సర్వ శ్రేయోభివృద్ధికి వేకువ జామునే భక్తులచే మహా గణపతికి పురుష సూక్త విధానంలో పంచామృత అభిషేకములు, గణపతి అధర్వణ శీర్షం తో దూర్వా లతో ప్రత్యేక పూజలు, అనంతరం సామూహిక లక్ష్మి గణపతి హెూమం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచలి చలపతిరావు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్వయంభు శివాలయం చైర్మన్ గూనూరు సురేష్, శివలయం ప్రధాన అర్చకులు కొడమంచలి వెంకట్రావు, కొడమంచలి షణ్ముఖ శాస్త్రి (శ్రీనివాస్), సంగీస విగ్నేష్, మహేష్, పట్టణ ప్రముఖ వేద పండితులు ధవళ ప్రసాద్, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.వి.వి. సత్యనారాయణ మూర్తి, ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పసుమర్తి సాంభశివరావు, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన సచివాలయం సిబ్బందికి సన్మానం

విశాలాంధ్ర- సబ్బవరం: మండలంలోని అంతకాపల్లి గ్రామ పంచాయతీ సచివాలయంలో ఐదు సంవత్సరాలు పని చేసి బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శి సిహెచ్ రవి, గ్రామ రెవెన్యూ అధికారి పీవీఎస్ఎన్ మూర్తి, వెల్ఫేర్ అసిస్టెంట్ వి మహాలక్ష్మి, అగ్రికల్చర్ అసిస్టెంట్ ఎస్. శ్రావణి ఏఎన్ఎం సిహెచ్ దేవకి లకు గ్రామ సర్పం చ్ సబ్బవరపు నారాయణమూర్తి, ఎంపీటీసీ చొక్కాకుల గోవింద్ ఆధ్వర్యంలో వీడ్కోలు సభ ఏర్పాటు చేసి శా లువాలు మరియు మెమెంటోలతో ఘ నంగా సత్కరించారు.ఈ సమావేశముకు ము ఖ్య అతిథిగా అనకాపల్లి జిల్లా గ్రామ విఆర్ఓ సంఘం అధ్యక్షులు ఎస్. టి రామకాసు పాల్గొని సచివాలయ సిబ్బంది సేవలను కొని యా డారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాల నా యుడు, ఉప సర్పంచ్ గొర్లి అప్పారావు, మాజీ సర్పంచ్ ఎస్. దేము డు బాబు, పంచాయతీ వార్డు మెంబెర్స్, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశ వర్కర్లు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలు, కళాశాలల్లో డొక్కా సీతమ్మ చిత్రపటాలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - వి. మాడుగుల ప్రతీ పాఠశాల, కళా శాల, గురుకులాలతో పాటు అన్న క్యాంటీన్ల వద్ద, ఆశ్రమాల్లో అన్నదాత మాతృశ్రీ డొక్కా సీతమ్మ చిత్ర పటాలను ఏర్పాటు చేయాలని బిజెపి మండల జన రల్ సెక్రటరీ, మణ్యంజ్యోతి సేవా సంఘం అధ్యక్షు లు మండల సతీష్ కోరారు. ఈ విషయమై త్వరలో సంబంధించిన అధికార, నాయకులకు లిఖిత పూర్వ కంగా ఇవ్వడం జరుగుతుందని, అంతేకాకుండా డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ దృష్టికి కూడా తీసుకువెళతామని తెలిపారు.

కూటమి సర్కారు అభివృద్ధికి, సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుంది

టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ

విశాలాంధ్ర-మునగపాక: కూటమి సర్కారు అభివృద్ధికి,సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ అన్నారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు మండలంలో కాకరపల్లి గ్రామంలో "సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఆయన అన్నారు.అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వంకే దక్కిందన్నారు. ప్రధానంగా పెన్షన్ లబ్దిదారులకు కూటమి ప్రభుత్వం రూ.వెయ్యి పెంపు చేయగా,వైసీపీ ప్రభుత్వం రూ.250 మాత్రమే పెంచిందన్నారు.3వేలుగా ఉన్న దివ్యాంగుల ఫించన్ను ఒకేమారు రూ.6000 కు పెంచడం జరిగిందని తెలిపారు.అలాగే ఎంతమంది పిల్లలు ఉన్నప్పటికీ అందరికీ తల్లికి వందనం పథకం అమలు చేయడం ద్వారా రాష్ట్రంలో 67 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు పోతున్నామన్నారు.అందుకే ధైర్యంగా ప్రజల ముందుకు వస్తున్నామని తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ,అభివృద్ధి పథకాలను అమలు చేయాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్మమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు పెంటకోట విజయ్,మండల ఐటీడీపీ అధ్యక్షుడు పెంటకోట శ్రీరామ్మూర్తి,కాకర పల్లి నాయకులు ఇల్లా వెంకట అప్పారావు,కె. ముసలయ్య,గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.